# $S_N1$ (ఏక అణుక, న్యూక్లియోఫిలిక్ ప్రతిక్షేపణ) చర్యలు



Content prepared by: Winnie Teja D., Lecturer in Chemistry, GDC(W), Kadapa.

# అభ్యసన లక్ష్యాలు:

I. $S_N1$ (ఏక అణుక, న్యూక్లియోఫిలిక్ ప్రతిక్షేపణ) చర్యా విధానం

II. $S_N1$, $S_N2$ చర్యలను ప్రభావితం చేసే అంశాలు

## I. $S_N1$(ఏక అణుక, న్యూక్లియోఫిలిక్ ప్రతిక్షేపణ) చర్యలు

- టెర్షియరీ ఆల్కైల్ హాలైడ్ ($R_3X$) లు సాధారణంగా $S_N1$ చర్యా విధానాన్ని అనుసరిస్తాయి.
- $S_N1$ చర్య రెండు దశలలో జరుగుతుంది.
- చర్యావేగం ఒకే క్రియాజనకం (టెర్షియరీ ఆల్కైల్ హాలైడ్) గాఢతపై మాత్రమే ఆధారపడి ఉంటుంది.
- చర్యావేగం ప్రథమ క్రమాంక చర్యల చర్యావేగానికి అనుగుణంగా ఉంటుంది.




రేటు $\propto [(CH_3)_3C\text{-}X]$

❑ $S_N1$ చర్యలో ఆల్కైల్ హాలైడ్ ల సాపేక్ష చర్యాశీలత క్రమం

$3^\circ$ ఆల్కైల్ హాలైడ్ $>$ $2^\circ$ ఆల్కైల్ హాలైడ్ $>$ $1^\circ$ ఆల్కైల్ హాలైడ్

అధిక చర్యాశీలత ⇩ అల్ప చర్యాశీలత

## $S_N1$ చర్యా విధానం

- టెర్షియరీ బ్యుటైల్ బ్రోమైడ్, KOH జలద్రావణం సమక్షంలో క్షార జలవిశ్లేషణ



$S_N1$ చర్య రెండు దశలలో జరుగుతుంది.

- మొదటి దశ – రేటు నిర్ధారక దశ( Rate Determining Step)- ఇది నెమ్మదిగా జరుగుతుంది.టెర్షియరీ బ్యుటైల్ బ్రోమైడ్ అయనీకరణం చెంది టెర్షియరీ బ్యుటైల్ కార్బోకాటయాన్ ను ఏర్పరుస్తుంది. కార్బోకాటయాన్ $S_N1$ చర్యా విధానంలో మధ్యగత స్థితి (intermediate).



టెర్షియరీ బ్యుటైల్ బ్రోమైడ్ టెర్షియరీ బ్యుటైల్ కార్బోకాటయాన్

- రెండో దశలో టెర్షియరీ బ్యుటైల్ కార్బోకాటయాన్ $OH^-$ అయాన్ తో వేగంగా చర్యజరిపి టెర్షియరీ బ్యుటైల్ ఆల్కహాల్ ఉత్పన్నాన్ని ఏర్పరుస్తుంది.



టెర్షియరీ బ్యుటైల్ కార్బోకాటయాన్ టెర్షియరీ బ్యుటైల్ ఆల్కహాల్

- మొదటి దశలో C-Br బంధవిఛ్ఛిత్తి జరుగుతుంది. బంధవిఛ్ఛిత్తి ఉష్ణ గ్రాహకం కాబట్టి ఈ దశ మెల్లగా జరుగుతుంది. ఈ దశలో క్రియాజనకానికి శక్తి అవసరమవుతుంది.

- ❑ ధ్రువ ద్రావణులు (polar solvents) $S_N1$ చర్యావిధానానికి బాగా అనుకూలిస్తాయి. ధ్రువద్రావణి అణువులు, అయనీకరణం వల్ల ఏర్పడిన అయాన్ లను ద్రావణీకృతం చేయడం ద్వారా C —Br బంధవిఛ్ఛిత్తికి సహాయపడతాయి.

## $S_N1$ చర్య శక్తి పార్శ్వ చిత్రం

$$(CH_3)_3CBr + CH_3COO^- \longrightarrow (CH_3)_3COCOCH_3 + Br^-$$




- టెర్షియరీ బ్యుటైల్ బ్రోమైడ్ ఉత్తేజిత శక్తిని ($E_a[1]$) గ్రహించి, మొదటి సంధిస్థితి ($TS_1$) కి ఉత్తేజితం చెందుతుంది.
- $TS_1$ త్వరితగతిన వియోగం చెంది, కొంత శక్తిని కోల్పోయి, అస్థిరమయిన టెర్షియరీ బ్యుటైల్ కార్బోకాటయాన్ మధ్యగత స్థితిగా మారుతుంది.
- మధ్యగతస్థితి కొంత శక్తిని ($E_a[2]$) గ్రహించి, రెండో సంధిస్థితి ($TS_2$)ను ఏర్పరుస్తుంది.
- $TS_2$ కొంత శక్తిని కోల్పోయి స్థిరమైన ఉత్పన్నం టెర్షియరీ బ్యుటైల్ ఆల్కహాల్ ను ఏర్పరుస్తుంది.

# $S_N1$ చర్య ప్రాదేశిక రసాయన శాస్త్రం

- $S_N1$ చర్యలలో కార్బో కాటయన్ మధ్యగతస్థితి. కార్బోకాటయన్ లో కార్బన్ కు $sp^2$ సంకరీకరణ స్థితి, సమతల నిర్మాణం, ధనావేశం ఉంటుంది.




- కార్బన్ మీద ఉన్న మూడు ప్రతిక్షేపకాలు ఒకే తలంలో ఉంటాయి. సంకరీకరణం చెందని ఖాళీ 'p' ఆర్బిటాల్ తలానికి లంబదిశలో ఉంటుంది.



- ❑ కార్బో కాటయన్ మీద న్యూక్లియోఫైల్ ముందు నుంచి గానీ వెనుకనుంచి గానీ దాడి చేయడానికి సమాన సంభావ్యత ఉంది.
- ❑ అసౌష్టవ కార్బన్ కల్గిన ఆల్కైల్ హాలైడ్ $S_N1$ చర్యలో పాల్గొంటే, ఎనన్షియోమర్ల మిశ్రమం ఏర్పడుతుంది.
- ❑ అసౌష్టవ ఆల్కైల్ హాలైడ్ పరంగా మౌలిక విన్యాసం కల్గిన ఎనన్షియోమర్- 50%, విలోమనం చెందిన విన్యాసం కల్గిన ఎనన్షియోమర్ -50% రెసిమిక్ మిశ్రమం ఏర్పడుతుంది.
- ❑ చాలా వరకు $S_N1$ చర్యలలో అసౌష్టవ కార్బన్ కల్గిన ఆల్కైల్ హాలైడ్ల నుంచి అధిక మోతాదులో విలోమనం చెందిన విన్యాసం కల్గిన ఉత్పన్నం (ఎనన్షియోమర్) ఏర్పడుతుంది. 50 నుంచి 70 శాతం వరకు ఏర్పడే ఉత్పన్నం విలోమనం చెందిన విన్యాసం కలిగి ఉంటుంది.




(*S*)-2-బ్రోమోబ్యూటేన్ (*R*)-2-బ్యుటనోల్ (*S*)-2- బ్యుటనోల్

83% 17%

66% విలోమనం చెందిన విన్యాసం కల్గిన ఉత్పన్నం

- ❑ సాల్ విన్స్ టీన్- $S_N1$ చర్యలలో అధిక మోతాదులో విలోమనం చెందిన విన్యాసం కల్గిన ఉత్పన్నం ఎందుకు ఏర్పడుతుందో మొట్టమొదటిగా వివరించారు.




- ❖ ఆల్కైల్ హాలైడ్ వియోగం చెందినప్పుడు ముందుగా సన్నిహిత అయాన్ జంట ఏర్పడుతుంది.
- ❖ కాటయాన్, ఆనయాన్ మధ్యలో ద్రావణి అణువుల చేరిక వలన ద్రావణిచే వేరుచేయబడిన అయాన్ జంట ఏర్పడుతుంది.
- ❖ ద్రావణిచే వేరుచేయబడిన అయాన్ జంట నుండి పూర్తిగా వియోగం చెందిన అయాన్లు ఏర్పడతాయి.
- ❖ న్యూక్లియోఫైల్ పై నాల్గింటిలో దేని మీద అయిన దాడి చేయవచ్చు.

- న్యూక్లియోఫైల్ పూర్తిగా వియోగం చెందిన కార్బోకాటయన్ మీద దాడి చేస్తే రెసిమిక్ మిశ్రమం ఏర్పడుతుంది.
- న్యూక్లియోఫైల్ సన్నిహిత అయాన్ జంట లేదా ద్రావణిచే వేరుచేయబడిన అయాన్ జంటలో కార్బోకాటయన్ మీద దాడి చేసినప్పుడు ఒక వైపు హాలైడ్ అయాన్ అడ్డుగా ఉండుట వలన విలోమనం చెందిన విన్యాసం కల్గిన ఉత్పన్నం ఏర్పడుతుంది.

## II. $S_N1$, $S_N2$ చర్యలను ప్రభావితం చేసే అంశాలు

$S_N1$, $S_N2$ చర్యల వేగాలను ప్రభావితం చేసే అంశాలు

1. ఆల్కైల్ సమూహ నిర్మాణం (-R )
2. న్యూక్లియోఫైల్ ప్రభావం
3. నిష్క్రమించే ప్రమేయం (X) స్వభావం
4. ద్రావణి స్వభావం

### 1. ఆల్కైల్ సమూహ(—R) నిర్మాణం:

$S_N1$ చర్యావేగం కార్బోకాటయన్ స్థిరత్వం మీద ఆధారపడి ఉంటుంది. ప్రేరేపక, అతిసంయుగ్మ, రెజొనెన్స్ ప్రభావం వల్ల ఎలక్ట్రాన్లను విడుదల చేసే సమూహాలు కార్బోకాటయన్ల స్థిరత్వాన్ని పెంచుతాయి.

ఆల్కైల్ హాలైడ్లలో $S_N1$చర్యావేగం క్రమం (కార్బోకాటయన్ ల సాపేక్ష స్థిరత్వ క్రమం)

బెంజైల్, ఎలైల్ > టెర్షియరీ > సెకండరీ > ప్రైమరీ > మిథైల్ కార్బోకాటయన్

క్రియాశీల కార్బన్ చుట్టూ ప్రాదేశిక అవరోధం పెరుగుతున్న కొద్దీ $S_N2$ చర్యాశీలత తగ్గుతుంది.

ఆల్కైల్ హాలైడ్ లలో $S_N2$ చర్యావేగ క్రమం: మిథైల్ > ప్రైమరీ > సెకండరీ > టెర్షియరీ హాలైడ్

### 2. న్యూక్లియోఫైల్ ప్రభావం:

$S_N1$ చర్య: చర్యారేటు న్యూక్లియోఫైల్ గాఢత లేదా స్వభావం మీద ఆధారపడదు- రేటు నిర్ధారణ దశలో న్యూక్లియోఫైల్ పాల్గొనదు.

$S_N2$ చర్య: చర్యారేటు న్యూక్లియోఫైల్ గాఢత మరియు స్వభావం మీద ఆధారపడుతుంది. న్యూక్లియోఫైల్ గాఢత పెంచితే చర్యారేటు పెరుగుతుంది.

- బలమైన న్యూక్లియోఫిలిక్ కారకాలు సమర్థవంతంగా చర్యాశీల కార్బన్ నుంచి హాలైడ్ అయాన్ ను తొలగించడం ద్వారా చర్యావేగాన్ని పెంచుతాయి.

కొన్ని న్యూక్లియోఫైల్ ల న్యూక్లియోఫిలిసిటీ క్రమం:

$CN^- > I^- > OR^- > OH^- > C_6H_5O^- > Cl^- > CH_3COO^- > H_2O > F^-$

## 3. నిష్క్రమించే ప్రమేయ (X) స్వభావం:

$S_N1$, $S_N2$ చర్యా వేగాలను నిష్క్రమించే ప్రమేయ స్వభావం ప్రభావితం చేస్తుంది-చర్యానిర్ధారణ దశలో నిష్క్రమించే ప్రమేయం తొలగింపబడుతుంది. నిష్క్రమణ తరువాత బలహీన క్షారాలు- మంచి నిష్క్రమణ సమూహాలు. హాలోజన్లలో, అయొడైడ్ అయాన్ బలహీన క్షారం, కావున మంచి నిష్క్రమణ సమూహం.

$I^- > Br^- > Cl^- > F^-$

ఆల్కైల్ హాలైడ్ చర్యావేగ క్రమం: **RI > RBr > RCl > RF**

## 4. ద్రావణి స్వభావం:

$S_N1$ చర్య: పోలార్ ప్రోటిక్ ద్రావణిలు (ఉదాహరణ: నీరు, ఇథనోల్)

- కార్బోకాటయన్ ఏర్పడే రేటును పెంచుతాయి. కార్బోకాటయన్ ఏర్పాటుకు దోహదపడే సంధిస్థితికి స్థిరత్వాన్ని ఇస్తాయి. చర్యావేగాన్ని పెంచుతాయి.
- నీరు మంచి పోలార్ ప్రోటిక్ ద్రావణి- అయనీకరణాన్ని ప్రోత్సహిస్తుంది. నీరు-మిథనోల్ లేదా నీరు-ఇథనోల్ ద్రావణి మిశ్రమాన్ని $S_N1$ చర్యలో ఉపయోగిస్తారు.

$S_N2$ చర్య: i. పోలార్ ప్రోటిక్ ద్రావణిలు

- న్యూక్లియోఫైల్ ను హైడ్రోజన్ బంధాల ద్వారా బంధిస్తాయి. చర్యారేటును తగ్గిస్తాయి.
- హాలైడ్ అయాన్ల న్యూక్లియోఫిలిసిటీ క్రమం: $I^- > Br^- > Cl^- > F^-$

(అల్ప పరిమాణాన్ని కలిగిన $F^-$ ఎక్కువగా ద్రావణీకరణం చెందుతుంది)

ii. పోలార్ ప్రోటిక్ ద్రావణిలు (ఉదాహరణ: DMF, DMSO)

- న్యూక్లియోఫైల్ ను హైడ్రోజన్ బంధాల ద్వారా బంధించవు. చర్యారేటును పెంచుతాయి.
- హాలైడ్ అయాన్ల న్యూక్లియోఫిలిసిటీ క్రమం: $F^- > Cl^- > Br^- > I^-$

## $S_N1$, $S_N2$ చర్యల మధ్య భేదాలు

| $S_N1$ చర్య | $S_N2$ చర్య |
|---|---|
| 1.ఇవి ఏక అణుక చర్యలు | 1.ఇవి ద్వి అణుక చర్యలు. |
| 2.చర్యాశీల కార్బన్ పరమాణువుపై న్యూక్లియోఫైల్ దాడి రెండువైపుల నుంచి జరుగుతుంది. కానీ వెనుకవైపు నుంచి దాడి జరిగే శాతం అధికంగా ఉంటుంది. | 2.న్యూక్లియోఫైల్ దాడి వెనుక వైపు నుంచి మాత్రమే జరుగుతుంది. |
| 3.ధ్రువణభ్రామక ఆల్కైల్ హాలైడ్ లో పాక్షికంగా రెసిమీకరణం జరుగుతుంది. | 3.వాల్డెన్ విలోమనం జరుగుతుంది |
| 4. న్యూక్లియోఫైల్ అల్పగాఢత చర్యావిధానాన్ని ప్రోత్సహిస్తుంది. | 4. న్యూక్లియోఫైల్ అధిక గాఢత చర్యావిధానాన్ని ప్రోత్సహిస్తుంది. |
| 5.ఎలక్ట్రానిక్ అంశాలు చర్యావేగాన్ని ప్రభావితం చేస్తాయి. | 5.ప్రాదేశిక అవరోధం చర్యావేగాన్ని తగ్గిస్తుంది. |
| 6. $H_2O$, $NH_3$ లాంటి బలహీనమైన న్యూక్లియోఫైల్ లు ఈ చర్యావిధానానికి అనుకూలంగా ఉంటాయి. | 6. ఆల్కాక్సైడ్, అయొడైడ్ లాంటి బలమైన న్యూక్లియోఫైల్ లు చర్యావిధానానికి అనుకూలంగా ఉంటాయి. |

| $S_N1$ చర్య | $S_N2$ చర్య |
|---|---|
| 7. ద్రావణి ధ్రువణతతో చర్యా వేగం పెరుగుతుంది. | 7. ద్రావణి ధ్రువణత పెరుగుతున్న కొద్దీ, చర్యా వేగం తగ్గుతుంది. |
| 8. ఆల్కైల్ హాలైడ్లలో చర్యాశీలక్రమం బెంజైల్, అలైల్ > టెర్షియరీ > సెకండరీ > ప్రైమరీ > మిథైల్ హాలైడ్లు | 8. ఆల్కైల్ హాలైడ్లలో చర్యాశీలక్రమం మిథైల్ > ప్రైమరీ > సెకండరీ > టెర్షియరీ హాలైడ్లు |

***

**References:**


1. Organic Reaction mechanisms VK Ahluwalia & Rakesh Kumar Parashar

2. Organic chemistry by IL Finar Vol –II


**For additional information refer to the following books:**


1. Organic chemistry (English, Paperback, 10th edition) by TW Graham Solomons, John Wiley and Sons Ltd.
2. Organic chemistry (English, Paperback, 7th edition) by Paula Y Bruice, Pearson Education.
3. Organic chemistry (English, Paperback, 3rd edition) by Janice Gorzynski Smith, McGraw-Hill
1. Organic chemistry (English, Paperback, 2nd edition) by Jonathan Clayden, Nick Greeves and Stuart Warren, Oxford University Press.

Web Links:


1. https://en.wikipedia.org/wiki/SN1_reaction
2. https://byjus.com/chemistry/sn1-reaction-mechanism/
3. http://www.chem.ucalgary.ca/courses/350/Carey5th/Ch08/ch8-2.html
4. https://byjus.com/chemistry/difference-between-sn1-and-sn2/
5. https://chem.libretexts.org/Courses/Purdue/Purdue_Chem_26100%3A_Organic_Chemistry_I_(Wenthold)/Chapter_06%3A_Alkyl_Halides._Nucleophilic_Substitution_and_Elimination/6.07_Factors_Affecting_SN1_Reactions